# జన సురక్షను సద్వినియోగం చేసుకోండి

**తెనాలి టౌన్:** జన సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు గ్రామస్థులను కోరారు. లీడ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో తెనాలి మండలం కొలకలూరులో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జనధన్ ఖాతాలు, జీవనజ్యోతి, సురక్ష భీమా తదితర పథకాలు, డిజిటల్ మోసాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎల్‌డీఎం కృష్ణారెడ్డి, ఏపీఎం జయశ్రీ, శ్యామ్‌ప్రసాద్, హర్ష, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.